# దుద్యాల్ మండలానికి రూ.7,600 కోట్లు

**-అభివృద్ధి పనులకు నిధులు మంజూరు**

**-హకీంపేట్‌లో సిఎం చిత్రపటానికి రైతుల పాలాభిషేకం..**

**దుద్యాల్, నవంబరు 4, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలంలోని హకీంపేట్, పోలేపల్లి, లగచర్ల గ్రామాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవకు తీసుకున్నాడు. అందుకు గా ం రూ.7600 కోట్లతో మండల అభివృద్ధికి జీవో విడుదల చేశారు. అందుకుగా ను మండలానికి చెందిన హకీంపేట్, లగచర్ల, పోలేపల్లి గ్రామాలకు చెందిన రైతులు, గ్రామస్తులు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతి రెడ్డికి పాలాభిషేకం చేశారు. లగచర్ల నుండి రైతులు హకీంపేట్‌కు మిగతా 2లో



పాలాభిషేకానికి ర్యాలీగా వెళుతున్న రైతులు

# కొర్రీలు పెట్టకుండా పత్తిని కొనండి : స్పీకర్ ఆదేశం

**వికారాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త :** రైతులు తీసుకువచ్చే పత్తి పంటను ఎలాంటి కొర్రీలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని మిల్లు యజమానులకు, సీసీఐ వారికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సూచించారు. మంగళవారం అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొ నుగోలు కేంద్రం, వికారాబాద్ మార్కెట్ యార్డులో మొక్క జొన్న కొ నుగోలు కేంద్రాలను ఆయన ప్రారం భించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్తి విక్రయిం చడానికి వచ్చే రైతుల ను మిల్లు యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. పత్తి పంట తేమ 8శాతం నుండి 12 వరకు మిగతా 2లో



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# ఇంకెంతమంది.. చావాలి?



## తాండూరు-హైదరాబాద్ రోడ్డును బాగు చేయరా?

**ప్రభుత్వాల నిర్లక్ష్యమే ఇంతమందిని బలి తీసుకుంటోంది**

**మూకుమ్మడిగా గళమెత్తిన తాండూరు వాసులు**

**జోరున వర్షంలోనూ మూడు గంటలపాటు ధర్నా**

**పార్టీలకు అతీతంగా తరలివచ్చిన నాయకులు,యువకులు**

**చేవెళ్ల బస్సు ప్రమాద మృతుల ఫ్లెక్సీలతో నిరసన**

**పెద్దఎత్తున స్తంభించిన వాహనాల రాకపోకలు**

**తాండూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద బస్సు ప్రమాదం తాండూరును పెను విషాదంలో ముంచేసింది. టిప్పర్ ఢీ కొనడంతో నుజ్జునుజ్జు అయిన ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనలో మృతులు ఎక్కువ మంది తాండూరు వాసులే. కుటుంబాలకు కుటుంబాలు ఛిన్నాభిన్నమవగా.. గ్రామస్తుల్లో ప్రతి ఒక్కరిలోనూ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ఇంతటి ఘోర ప్రమాదానికి రహదారుల దుస్థితి కూడా కారణమంటూ ఊరంతా ఏకమై మంగళవారం రోడ్డెక్కారు. ఆర్టీసి బస్సు-టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో మృతుల ఫొటోలతో కూడిన ప్లకార్డులు, ఫ్లెక్సీలను చేత పట్టుకొని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే ఇంత మంది ప్రాణాలు కోల్పోయారని నిరస వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానికులు ఆందోళనతో విలియమూన్ చౌరస్తా నలుమూలల పెద్ద ఎత్తున వాహనాలు స్తంభించిపోయాయి. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆందోళనకారుల వద్దకు చేరుకొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గుంతల మయంగా మారిన రోడ్లతో ఎంతో మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని మండి పడ్డారు. మీ నిర్లక్ష్యం కారణంగా ఇంకా ఎంతమంది ప్రాణాలు పోవాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కళ్లు తెరిచి తాండూరు-హైదరాబాద్ రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేశారు. జోరుగా కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్క చేయకుండా నిరసన కొనసాగించారు. సుమారు మూడు గంటల పాటు రోడ్డుపై భైటాయించి ఆందోళన చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సిఐ సంతోష్ కుమార్ ఆద్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ధర్నా అనంతరం స్థానికులు తమ డిమాండ్‌తోకూడిన వినతిపత్రాన్ని తాండూరు తహసీల్దార్ తారాసింగ్‌కు అందజేశారు.

**బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణం కోసం**

# పదిహేనేళ్లుగా పోరాడుతున్నా

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..**

**చేవెళ్ల, నవంబరు 4 ప్రభాతవార్త:** హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణం కోసం 2005 నుంచి కృషి చేస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడించారు. మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందడం పలువురు గాయపడడం చాలా బాధాకర మన్నారు. ఈ ప్రమాదంలో కుటుం బాలకు, క్షతగాత్రులకు సానుభూతిని తెలిపారు. నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి పథకం ప్రారంభం చేసేందుకు రంగా రెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి వచ్చినప్పుడు వినతి పత్రం అందించినట్లు గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ రహదారి నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేవెళ్లకి వచ్చినప్పుడు చేవెళ్ల జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రతి ఒక్కరి పాదాలను పట్టినట్లు వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోడ్డు నిర్మాణంకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కేంద్రంలో ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర మంత్రులు భారత ప్రభుత్వం హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు మం జూరు చేసినట్లు చెప్పారు. నాటి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి సైతం రోడ్డు నిర్మాణంకు కృషి చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత కేంద్రంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం, తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర రవాణా శాఖ మంత్రి కలిసి తర్వాత నేషనల్ హైవేగా రూపాంతరం మిగతా 2లో



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరిహారం

**వికారాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** మీర్జా గూడ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన మృతురాలు తారాబాయ్ కుటుంబ సభ్యులకు అసెంబ్లీ స్పీకర్ మిగతా 2లో



నష్ట పరిహారం చెక్కును అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్‌కు డిజిపి పరామర్శ

**చేవెళ్ల, నవంబరు 4 ప్రభాతవార్త:** చేవెళ్ల మండలంలోని మీర్జాగూడ బస్సు ప్రమాదం వద్ద విధులు నిర్వహిస్తున్న చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చికిత్స అనంతరం చేవెళ్ల పోలీస్ నిలయంలో విశ్రాంతి తీసుకుంటున్న సిఐని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు గొప్పగా నిర్వహించారని అభినందించారు. విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిజిపి మహేష్ భగవత్ సైబరాబాద్ కమిషనర్ మహేష్ మహంతి, రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్, అడిషనల్ డిసిపి కేసు రావు, చేవెళ్ల ఎసిపి కృష్ణ గౌడ్, సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్ తదితరులు పరామర్శించారు.



సిఐని పరామర్శిస్తున్న డిజిపి

# ఏడాదిలోగా మన్నెగూడ హైవే పూర్తి

**బస్సు ప్రమాదంతో పనులు మరింత వేగవంతం**

**ఎన్‌హెచ్ అధికారుల కసరత్తు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ వరకు నాలుగులేన్ల రహదారి యేడాదిలోగా పూర్తి చేసేందుకు జాతీయ రహదారుల అథారిటీ అధికారులు కసరత్తులు చేస్తున్నారు. అగ్రిమెంట్ ప్రకారం యేడాది క్రితమే పనులు పూర్తి చేయాల్సి ఉన్నది. గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఇవ్వడం వల్ల జాప్యం జరిగిన విషయం తెలిసిందే. 2022 మే నెలలో ప్రారంభించిన పనులను 2024 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని నిర్మాణ సంస్థకు అగ్రిమెంట్ చేశారు. రహదారికి ఇరువైపులా ఉన్న మర్రిచెట్లను కొట్టరాదని పలువురు గ్రీన్‌ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. పర్యావరణానికి మేలు చేస్తున్న వందేళ్ల నాటి చెట్లను రక్షిస్తామంటూ స్టే తెచ్చారు. ఈ క్రమంలో అధికారులు పలుమార్లు వారితో చర్చలు జరిపారు. చెట్లు తొలించరాదని లేదంటే రహదారి అలైన్‌మెంట్ మార్చాలని పర్యావరణ వేత్తల ప్రధాన డిమాండ్. గ్రీన్ ట్రిబ్యునల్ సూచన మేరకు 760 చెట్లను యథావిధిగా ఉంచి 150 చెట్లను అవసరమైన చెట్లకు తరలించనున్నారు. అక్టోబరు 31న స్టే ఎత్తివేయడం వల్ల పనులు మొదలుపెట్టామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. మిర్జాగూడ వద్ద జరిగిన ప్రమాదానికి, రహదారి పనుల బ్రేక్‌కు ముడి పెట్టవద్దని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పనులు చకచకా పూర్తి చేయనున్నారు. నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏకంగా 17 మంది ప్రాణాలు కోల్పోవడంతో అధికారుల్లో చలనం వచ్చింది.

# మహేశ్వరంలో కుండపోత!

**పలు గ్రామాలకు స్తంభించిన రాకపోకలు**

**మహేశ్వరం, నవంబరు 4, ప్రభాతవార్త :** మహేశ్వరంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. చెరువులు, కుంటలు, వాగులు తెగిపోవడంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపాయాయి. మహేశ్వరం-మంసాన్పల్లి గ్రామాల మధ్యన విప్రో బస్సు డీపో వద్ద సమీపంలో ఉన్న వంతెన కుంగిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మనిషి మోకాళ్ల వరకు 3 లేదా 4 ఫీట్ల మద్య వరదనీరు ప్రవహించడంతో గంటల తరబడి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహేశ్వరం మోడల్ స్కూల్, కస్తూరీబా స్కూల్, ఫైర్ స్టేషన్ తో పాటు ప్రభుత్వ భవనాలు ప్రవహారిగోడలు పూర్తిగా వరదనీటితో నిండిపోవడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురైయ్యారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్ రావు, ఎస్ఐలు మధుసూదన్, ధనుంజయ్ తో పాటు పలు వురు సిబ్బందితో హుటాహుటినా తెగిపోయిన చెరువులు, కుంటలు ప్రమాదం జరిగే స్థలాలకు తమ సిబ్బందిని తరలించి విద్యార్థులను హాస్టల్ భవనాల నుంచి ఇతర భవనాలకు తరలించారు. ఎక్కడ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా విద్యార్థులను క్షేమంగా ఇతర భవనాలకు తరలించగా మరికొంతమందిని వారి స్వంత గ్రామాలకు పంపించారు. మంగళవారం మద్యాహ్నాం తర్వాత గంటన్నర పాటు ఏకదాటిగా కురిసిన కుంభవృష్టికి మహేశ్వరంలోని పలు కాలనీల్లో పూర్తిగా వరదనీటితో నిండిపోవడంతో పలు కాలనీల్లో గృహాల్లోకి వరదనీరు ప్రవహించడంతో స్థానిక ప్రజలు ఆందోళనకు గురైయ్యారు. మహేశ్వరంలోని ముదిరాజ్ బస్తీ పూర్తిగా జలదిగ్బంధంగా మారింది. మహేశ్వరంలోని పలు ప్రాంతాల నుంచి వరదనీరు ఉప్పెనలాగా ఓ ప్రవాహంలాగా రావడంతో ద్విచక్రవాహనాలు, ప్రజలు రోడ్డు దాటడానికి కూడా భయాందోళనకు గురైయ్యారు.ఆ వరద ప్రవాహం సమయంలో చిన్నపిల్లలు బయటకు వెళితే పెద్ద ప్రమాదం ఏర్పడేదని మిగతా 2లో





వరద ఉధృతి మధ్య వాగు దాటుతున్న విద్యార్థినులు, వరద పరిస్థితిని సమీక్షిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు

## కేసంపేటలో పిడుగుపాటుకు లేగదూడ మృతి 2

## వాగులో ఐదు మేకలు గల్లంతు

**ఏడింటిని కాపాడిన స్థానికులు**

**ధారూరు, నవంబరు 4 ప్రభాతవార్త:** కుమ్మరి వాగులో ఐదు మేకలు కొట్టుకుపోయాయి. మంగళవారం ధారూర్ చెందిన ఆసిఫ్ అనే కాపరి తన మేకల ు మేతకు తీసుకెళ్లాడు. మధ్యా హ్నాం కురిసిన భారీ వర్షానికి ధారూర్‌లో మిగతా 2లో

# నాలా ఆక్రమణలపై హైడ్రా కొరడా

**దేవరయాంజాల్‌లో కూల్చివేతలు**

**వరద నీరు సజావుగా వెళ్లటానికి చర్యలు**

**శామీర్‌పేట, నవంబరు 4, ప్రభాతవార్త :** భారీ వర్షాలు కురిస్తే నాలాల నుంచి వరద నీరు వెళ్లకుండ అక్రమ నిర్మాణాలు అడ్డుగ ఉన్నట్లు గుర్తించిన హైడ్రా అధికారులు దేవరయాంజాల్‌లో నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు జెసిబిలు పెట్టి కూల్చివేశారు. గోదాముల ముందు లోపల ఉన్న ప్రహరీగోడను, అదే విధంగ పైపు లైన్‌లపై ఉన్న సిసి రోడ్డును, బాత్‌రూమ్‌లను సైతం జెసిబిలు పెట్టి హైడ్రా అధికారులు కూల్చి వేశారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ మల్లేశ్ సమక్షంలోనే హైడ్రా సిబ్బంది, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి కూల్చివేతలు జరిపారు. మంగళవారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో భారీ వర్షాలు కురిస్తే మహాలక్ష్మి కాలనీ నీట ముంపు జరగటం, మెయిన్‌రోడ్డుపై నుంచి వరద నీరు రోజుల తరబడిగా వెళుతున్నందున స్థానికులతో పాటు ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవు తున్నందున గోదాముల యజమానిగ మహేందర్‌రెడ్డి తాను కూడ సమస్యను పరిష్కరించాలని హైడ్రాను కోరినట్లు, తాను పూర్తిగ సహకరిస్తానని తెలిపినట్లు తెలిపారు. అయితే మంగళవారం ఉదయం హైడ్రా అధికారులు నాలాను క్లియర్ చేస్తారని మిగతా 2లో



నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను జెసిబిలతో కూల్చివేస్తున్న దృశ్యం

# ఇష్టం లేకపోయినా చదివిస్తున్నారని..

**ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య**

**పూడూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** చదువుపై ఇష్టంలేక ఓ ఇంటర్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో చోటు చేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌కు మార్‌రెడ్డి కథనం ప్రకారం.. పూడూరు అనుబంధ గ్రామం చిన్న బండ తాండకు చెందిన మూడావత్ స్వాతి (16) తెలంగాణ ఆదర్శ పాఠశాలలో హాస్టల్‌లో ఉంటూ మొదటి సంవత్సరం చదువుతోంది. తనకు చదువడం ఇష్టంలేదని గత కొన్నిరోజులుగా తల్లి మూడావత్ జ్యోతికి చెబుతోంది. అయితే తల్లి నచ్చజెపపడంతో కాదనలేక కళాశాలకు వెళ్లింది. ఈనెల 1న తన ఆరోగ్యం బాగాలేదని తండ్రి రవికి చెప్పి ఇంటికి వచ్చింది.

ఇష్టం లేకపోయినా బలవం తంగా చదివిస్తున్నారన్న మనస్థాపం చెందిన ఆమె మంగళవారం ఉదయం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రియురాలు మాట్లాడడం లేదని..

**యువకుడు పురుగుమందు తాగి బలవన్మరణం**

**పూడూరు, నవంబరు 5, ప్రభాతవార్త :** ప్రేయసి మాట్లాడడంలేదని మనస్తాపం చెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామానికి చెందిన పులిమామిడి సంజీవ (27) అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ఎనిమేళ్లుగా ప్రేమిస్తున్నాడు. అయితే కొన్నిరోజులుగా ఆ యువతి మౌనంగా ఉంటుడటంతో మనస్తాపం చెంది పూడూరు గ్రామ శివారుకు వెళ్లాడు. అక్కడ పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం మృతుడి తండ్రి జంగయ్య ఫిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న వైద్యులు

## వికారాబాద్‌లో కారు బీభత్సం

**-రెండు వాహనాలను ఢీ**

**-మహిళ మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు**

**వికారాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** ఓ కారు భీభత్సం సృష్టించింది. అతి వేగంతో వెనుక నుంచి వస్తూ..రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం రాత్రి వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ పట్టణానికి చెందిన భారతి(45),భర్త తులసీ రామ్‌లు అనంతగిరిలోని అనంత పద్మనాభ స్వామి జాతర ఉత్సవాల్లో చిరు వ్యాపారం చేస్తున్నారు. అదేవిధంగా మిగతా 2లో

## మా దారి గోదారేనా?

**ఎన్నికలొస్తేనే మేం గుర్తొస్తామా!**

**ఆ తర్వాత తిరిగి చూసిన వారేరీ?**

**రహదారి ధ్వంసమైనా రిపేర్లు లేవ్**

**బయటకు వెళ్లాలంటే 9 కి.మీ అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది**

**శ్రీరామ్‌నగర్ గ్రామస్తుల ఆవేదన**

**ప్రభుత్వాల తీరుతో విసిగి వేసారి స్వచ్ఛందంగా రిపేర్లు**





స్వచ్ఛందంగా రోడ్డు రిపేర్లు చేయిస్తున్న దృశ్యం. నిరసన వ్యక్తం చేస్తున్న యువకులు

**మొయినాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** మా బతుకులింతేనా.. ఎన్నికలు వస్తేనే మేము గుర్తొస్తామా? కనీసం రహదారి సౌకర్యం కూడా కల్పించలేరా? ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు మిగతా 2లో

## పదిహేనేళ్లుగా పోరాడుతున్నా

(మొదటి పేజీ తరువాయి)

చెందిందన్నారు. అన్ని అనుకున్న సమయానికి వచ్చే సమయంలో పర్యావరణ ప్రేమికులు ఎన్జీటీలో కేసు వేయడంతో కాలయాపన జరగడం మీ అందరి తెలిసిందే. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల స్టే వికెట్ చేయించడం జరిగిందన్నారు. పలుమార్లు పర్యావరణ ప్రేమికులతో స్పెషల్ సెక్రటరీ శ్రీనివాసరాజుతో కలిసి తాను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు పలుమార్లు సమావేశం నిర్వహించి పర్యావరణ ప్రేమికులతో చర్చించి స్టే వికెట్ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సీఎం కృషి వల్ల అక్టోబర్ 31న ఎన్జీటీలో ఉన్న కేసు ను వికెట్ చేసినట్లు తెలిపారు. వికారాబాద్ రంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు వెళ్లే ప్రధాన రహదారి ఇదే అని గుర్తు చేశారు. అప్ప జంక్షన్ నుంచి చేవెళ్ల మీదుగా చిట్టెంపల్లి గేటు వరకు తన పరిధి, చిట్టెం పల్లి గేట్ నుంచి మన్నెగూడ పరిగి వరకు రామ్మోహన్ రెడ్డి పరిధిని ఇద్దరం కలిసి చేవెళ్ల పరిగి వికారాబాద్ తాండూర్ కొడంగల్ నియోజకవర్గం తోపాటు కర్ణాటక రాష్ట్రంలోకి ఈ రహదారి కుండా రాకపోకలు సాగిస్తున్నట్లు చెప్పారు. అయితే చేవెళ్ల దుర్ఘటన తనను ఎంతో కలిసిందని, ఆ కుటుంబాలకు తీరని అన్యాయం జరిగిందని, ప్రభుత్వపరంగా వచ్చే ఆర్థిక సాయం అందించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అలాగే మీడియా మిత్రులకు మరో విజ్ఞప్తిని యూట్యూబ్ ఛానల్ పేరుతో, ఆన్లైన్ పత్రికలు పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు అది మంచి పద్ధతి కాదని సూచించారు. ఈ విధంగా ఆన్లైన్ పత్రికలు కొన్ని యూట్యూబ్ ఛానల్ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉంటుందని అన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ఉంటే బాగుంటుందని సూచించారు. ఈ సమావేశంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, డిసిసి కార్యదర్శి, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మహేష్ తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాద్‌కుమార్ మంగళవారం సందర్శించి పరిహారం చెక్కులను అందజేశారు. మృతురాలు తారాబాయికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రకటించిన రూ.7 లక్షలు నష్టపరిహారంతో పాటుగా తన స్వంతంగా రూ.లక్ష కుటుంబ సభ్యులకు అందజేసినట్లు స్పీకర్ తెలిపారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. బస్సు ప్రమాదం దురదృష్టకరమని, చనిపోయిన మనిషిని తీసుకురాలేమని, ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించిందని తెలిపారు. అదేవిధంగా నా వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్‌డిఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అందజేసిన స్పీకర్ ప్రసాద్‌కుమార్ .

## మహేశ్వరంలో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

వరదనీరు రావడం విప్రో పరిసర ప్రాంతాల రహదారులన్నీ వరదనీటితో నిండిపోవడంతో మహేశ్వరం కొత్వాల్ చెరువు తండాకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇక విప్రో పక్కనే ఉన్న పాలిటెక్నిక్ భవనం, కస్తూరీబాయి విద్యార్థుల వసతి గృహం వైపు వరదనీరు వరదనీరు భారీగా రావడంతో ఆ పరిసర ప్రాంగణాలన్నీ వరదనీటితో నిండిపోవడంతో విద్యార్థులను పైనుంచి క్రిందికి ఎవరూ రాకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మహేశ్వరం మండలంలోని రాచంద్రగూడ గ్రామంలో చెరువు నిండిపోవడం, అలుగు వెళ్లడంతో ఆ గ్రామంలో సైతం ప్రధాన రహదారులన్నీ వరదనీటితో నిండిపోవడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇక మండల పరిధిలోని అనెక గ్రామాలు, గిరిజన తండాలు, స్లమ్ ఏరియాలో ఉండే ప్రజలు 30 40 సంవత్సరాల తర్వాత ఇంత బారీగా ఎత్తున ఏకదాటిగా మహేశ్వరంలో వర్షం కురవడంతో పలు కాలనీలు అన్నీ చెరువులు, కుంటలమయంగా మారాయి. మహేశ్వరంలో ప్రధాన ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం గంగలోకి భారీగా వరదనీరు రావడంతో రాజరాజేశ్వరి అమ్మవారి గర్భగుడిలోకి వరదనీరు చేరడంతో ఆలయం పూర్తిగా పరిసర ప్రాంతాలన్నీ వరదనీటితో పోటెత్తాయి. ఈ సంఘటన తెలిసిన వెంటనే మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి కస్నా నాయకే వరదనీటితో నిండిన ప్రభుత్వ స్కూల్ భవనాలను, విద్యార్థులకు తగిన వసతి కల్పించారు. రాత్రి వేళ వర్షం కురిస్తే వాగులు, వంకలు, కుంటలు తెగిపోయి ప్రమాదం పొంచి ఉందని భయాందోళన వ్యక్తం చేశారు.

## పిడుగుపాటుకు లేగ దూడ మృతి

**కేశంపేట , నవంబరు 4 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలలో గ్రామానికి చెందిన రైతు రుమాండ్ల కుమారస్వామి అనే రైతుకు చెందిన లేక దూడ పిడుగుపాటుకు మృతి చెందింది. లేక దూడ విలువ దాదాపుగా 20 వేలు ఉంటుందని రైతు కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం రైతు కుమారస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.



మృతి చెందిన లేగదూడ

## వికారాబాద్‌లో కారు బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు చెందిన లక్ష్మణ్, శ్రీనివాస్‌లు ఇదే జాతరలో ఆట వస్తువులు విక్రయించుకునే దుకాణం పెట్టుకున్నారు. భారతి, తులసీరామ్‌లు వారి ద్విచక్ర వాహనంపై అనంతగిరి నుంచి వికారాబాద్ వైపు వస్తున్నారు. అదేవిధంగా లక్ష్మణ్, శ్రీనివాస్‌లు వికారాబాద్ పట్టణానికి వస్తున్నారు. వీరి రెండు ద్విచక్ర వాహనాలు ఎస్ఏపీ కళాశాల వద్దకు చేరుకోగానే వెనుక నుంచి అతి వేగంగా గుర్తు తెలియని కారు అతి వేగంగా వచ్చి వీరి వాహనాలను ఢీకొట్టుకుంటూ వెళ్ళింది. ఈ ప్రమాదంలో భారతి అక్కడికక్కడే మృతి చెందగా, భర్త తులసీరామ్, మరో ఇద్దరు యువకులైన లక్ష్మణ్, శ్రీనివాస్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరారైన కారు ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# మహిళలు అందరూ పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

**..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా**
**.. జిల్లాలోని 50మంది మహిళలకు బిట్స్‌ఫిలానీలో జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 4 ప్రభాతవార్త :** జిల్లాలోని మహిళలు అందరు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని బిట్స్ ఫిలానీలో తెలంగాణ ప్రభుత్వం, బిట్స్ ఫిలానీ సంయుక్తంగా ప్రగతి (ప్రోగ్రామ్ ఫర్ రూరల్ అడ్వాన్స్‌మెంట్ గ్రోత్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ ఇన్నోవేషన్ సెంటర్) ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలోని 50మంది ఔత్సాహిక మహిళలకు ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పాల్గొని బిట్స్ డీన్ యోగీశ్వరిలతో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. మహిళల కోసం శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రస్తుతం సమాజంలో మహిళలు అభివృద్ధిలో ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని అధిగమించే మార్గాలు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందే విధానం, పొందిన రుణాలను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగటానికి అవసరమైన మెళుకవలు దీనిలో వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అందరు పారిశ్రామిక వేత్తలుగా రాణిస్తూ వ్యాపారంలో ఒక ప్రత్యేక బ్రాండ్‌గా ఉండాలని, ఉత్పత్తులు మంచి నాణ్యతతో ఉండాలని సూచించారు. వ్యాపార అభివృద్ధి సమాజ అభివృద్ధికి మేలు కలుగాలన్నారు. శిక్షణ పొందిన మహిళలు ఇతర మహిళలకు వివరించాలని ఆ మెలుకువలను పంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సాంబశివరావు, బిట్స్ డీన్ యోగీశ్వరి, డైరక్టర్ సౌమ్యముఖర్జీ, హెడ్ఆఫ్‌దిడిపార్ట్‌మెంట్ రుషికుమార్, ప్రొఫెసర్ సెంటర్ హెడ్ స్వాతిఅలోక్, రిసోర్సు పర్సన్ మహేశ్ విశ్వనాథ్(జిఎం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా),లర్నింగ్ అండ్ డవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్). ఎస్‌బిఐ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ వసుమతి(అసిస్టెంట్ ప్రొఫెసర్), ఎస్‌బిఐ సుబ్రహ్మణ్యం, డిపార్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ పూర్వ ఆర్‌బిఐ ఆంధ్ర బ్యాంక్ నుంచి నిపుణులు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ఔత్సాహిక మహిళలు పాల్గొన్నారు.



బిట్స్‌ఫిలానీలో జరిగిన మహిళల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా,పాల్గొన్న బిట్స్ డీన్, డిఆర్‌డిఓ



పాల్గొన్న జిల్లాలోని మహిళలు అదనపు కలెక్టర్ రాధికగుప్తా, బిట్స్‌డీన్,పలువురు అధికారులతో పాల్గొన్న దృశ్యం

## మృతుల కుటుంబాలకు కోటి రూ. ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

**చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరం**
**పాలకుల నిర్లక్ష్యమే భవిష్యత్తు ఉన్న పేద ప్రజలను బలిచేసింది.**
**క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ కాడిగళ్ళ ప్రవీణ్ మాదిగ**



**చేవెళ్ల, నవంబరు 4 ప్రభాతవార్త :** చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకమైన సంఘటన బీజాపూర్ రోడ్డు విస్తరణ పనుల్లో పాలకుల నిర్లక్ష్యంతో ఇంత గోరం జరిగిందని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పిఎస్ నాయకుడు కాడిగళ్ల ప్రవీణ్ మాదిగ డిమాండ్ చేశారు, 19 మందిని బలి తీసుకుంది పాలకులేనని మృతుల పట్ల, విడిచిన వారి కుటుంబాలను అనాధలుగా మారిన పసిపిల్లలను చూస్తుంటే హృదయం చలించిపోతుందన్నారు, మృతుల పట్ల ప్రభుత్వ వైకరిని చూస్తుంటే ఎంతో సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన సంఘటన కావున మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఆర్థిక సహాయం, ఇంట్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, మంగళవారం ఆయన క్షతగాత్రులను పరామర్శించారు, యాక్సిడెంట్‌లో గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించి ఆర్థిక సహాయం చేయాలన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరిచి తక్షణమే రోడ్డు విస్తరణ పనులు ప్రారంబించాలన్నారు, ఎంతో నిండు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు తమ కుటుంబ పోషణ కోసం శ్రమించే పేద వర్గాల ప్రజలు టిప్పర్ బస్సు ప్రమాదంలో మరణించడం బాధకరమన్నారు, ఈ మరణాలకు పాలకులే బాధ్యత వహించాలని చనిపోయిన కుటుంబాల ఆత్మఘోషను చూసైనా కళ్ళు తెరువాలని మండిపడ్డారు, ప్రజా ప్రభుత్వం అని నిత్యం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని మరణించిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు, మృతులంత కట్టిక పేదవారేనని, అనాధలుగా మిగిలిన పిల్లలను ప్రభుత్వం పూర్తిగా చదివించి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు, మళ్లీ ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేయాలన్నారు, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోనేంతవరకు వారి పక్షాన ఎంమార్పిఎస్ పోరాటం చేపడుతామన్నారు. ఈ కార్యాక్రమంలో ఎమార్పిఎస్ నాయకులు లింగం, సాయిమాదిగ, మహేశ్, వంశీ తధితరులు పాల్గొన్నారు,

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి : సిఐ భాస్కర్

**చార్మినార్,నవంబరు 4 ప్రభాతవార్త :** యువత మాదకద్రవ్య అలవాట్లకు దూరంగా ఉండాలని,మంచి క్రమశిక్షణతో చదువుకుంటే తప్పకుండ ఉన్నత రంగాలలో రాణిస్తారని కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జె.భాస్కర్ అన్నారు.కామాటిపుర పోలీస్ స్టేషన్,రాయల్ పారా మెడికల్ ఒకేషనల్ కళాశాల సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయని,విచక్షణాన్ని కోల్పోయి నేరాలు చేసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. యువత దేశానికి వెన్నుముఖ లాంటి వారని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన తెలియజేశారు.రాయల్ పారా మెడికల్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు ఈ సందర్భంగా డ్రగ్స్‌పై అవేర్‌నెస్ గురించి వివరించారు.

## నాలా ఆక్రమణలపై హైడ్రా కొరడా

(మొదటి పేజీ తరువాయి)

చెప్పటం జరిగిందని, తీరా పక్కన లోపల ఉన్న ప్రహరీగోడను జెసిబిలు పెట్టి కూల్చటం ఎంత వరకు సబబు అని, పైప్‌లైన్‌ల వద్ద క్లియర్ చేయటానికి అడ్డుగా ఉన్న సిసి రోడ్డును తీయటానికి తాను సహకరిస్తానని తెలిపినట్లు అన్నారు. అయితే హైడ్రా దృష్టికి తానే తీసుకవెళ్లటం జరిగింది. ఈ విషయంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడ ఇటీవల దేవరయాంజాల్‌ను సందర్శించి నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో మెయిన్ రోడ్డు నుంచి గోదాముల లోపల నాలాల నుంచి వర్షపు వరద నీరు వెళ్లటానికి పైపులు వేసి సిసి రోడ్డును ఏర్పాటు చేసినప్పటికీ వరద నీరు పైప్‌ల నుంచి వెళ్లకుండ రోడ్డుపై నుంచి వెళ్లటం, పైన ఉన్న మహాలక్ష్మి కాలనీ ముంపునకు గురిఅయినట్లు సంగతి తెలిసిందే. గోదాములు యజమాని కూడ పైపుల వద్ద నాలాలను క్లియర్ చేస్తామని చెప్పటం జరిగినట్లు, అయితే అప్పటికే మంగళవారం ఉదయం పైప్‌లైన్ పక్కన తన స్థలంలోనే ఉన్న ప్రహరీగోడ తన పట్టా భూమి అని హైడ్రా అధికారులు కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తానే హైడ్రాను కలిసి సమస్యను వివరించినట్లు, వరద నీరు వెళ్లెలా నాలాగ పైప్‌లైన్ దీన్ని వద్ద క్లియర్ చేయటానికి అంగీకరించినట్లు తెలిపారు. ఈ సమస్యను గమనించిన హైడ్రా అధికారులు నాలాల నుంచి వరద నీరు వెళ్లకుండ అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు లోపల కొంత సిసి రోడ్డును, నాలా పైప్‌లైన్‌ల వద్ద ప్రహరీ గోడను కూల్చివేతలు చేపట్టారు. వర్షపు వరద నీరు సజావుగా వెళ్లెలా హైడ్రా అధికారులు తగు చర్యలు చేపట్టినట్లు స్పష్టం అవుతుంది. అదే విధంగా దేవరయాంజాల్ పరిధిలో ఆ గ్రామం నుంచి పోతాయిపల్లి వెపునకు వెళ్లె రూట్‌లోనూ నాలాపై అక్రమ రోడ్డు నిర్మాణాలు జరిగి రోడ్డు ఏర్పాటు జరిగినట్లు గుర్తించిన అధికారులు అక్రమంగా వేసిన రోడ్డును జెసిబితో తవ్వి వర్షపునీరు బయటకు వెళ్లెలా హైడ్రా అధికారులు జెసిబిలు పెట్టి తవ్వకాలు చేపట్టారు. అయితే లోపల రోడ్డుకు పక్కన విద్యుత్ స్థంభాలు అడ్డుగా ఉన్నందున వాటిని తీసి పక్కన ఏర్పాటు చేయటానికి కొంత సేపు తవ్వకాల పనులు ఆపారు. దేవరయాంజాల్‌లో మెయిన్‌రోడ్డు నుంచి మహిపాల రెడ్డి పొలం వైపున నుంచి చెరువులోకి వర్షపు నీరు వెళ్లెలా హైడ్రా అధికారులు తగు చర్యలు చేపట్టారు. దేవరయాంజాల్ పరిధిలో వర్షాలు కురిస్తే మెయిన్ రోడ్డు పై నుంచి వరద నీరు వెళ్లకుండ నిల్వ ఉండకుండ నాలాల నుంచి వర్షపు నీరు చెరువులోకి వెళ్లెలా హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. దేవరయాంజాల్ రోడ్డు కూడ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిని గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. వర్షపు వరద నీరు అడ్డుగ ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపునకు హైడ్రా అధికారులు తగు చర్యలు చేపట్టినట్లు స్పష్టం అవుతుంది.

## జాతీయ ఫుట్‌బాల్ సెన్సేషన్స్‌కు విద్యార్థి యాసర్ ఖాన్ ఎంపిక

**చార్మినార్,నవంబరు 4 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ జహనుమాలోని సెయింట్ మార్ఫ్స్ బాయిస్ టౌన్ హైస్కూల్ తొమ్మిదివ తరగతి విద్యార్థి మహ్మద్ యాసర్ ఖాన్ జాతీయ యువ ఫుట్‌బాల్ సెన్సేషన్స్‌కు ఎంపిక అయ్యారు.జహనుమా ప్రాంతానికి చెందిన తొమ్మిదివ తరగతి విద్యార్థి యాసర్ ఖాన్‌ను ఏఐఎఫ్ఎఫ్,ఎఫ్ఐఎఫ్ఏ టాలెంట్ అకాడమీ జాతీయ యువ ఫుట్‌బాల్ సెన్సేషన్స్‌కు ఎంపిక చేశాయి.

## మా దారి గోదారేనా?

(మొదటి పేజీ తరువాయి)

ఏమయ్యాయి..అంటూ మొయినాబాద్ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాల తీరుతో విసిగి వేశారిన స్థానికులు అధ్వానంగా ఉన్న రోడ్లకు స్వచ్ఛందంగా రిపేర్లు చేసుకున్నారు. రెడ్డిపల్లి నుండి వెంకటాపూర్ వరకు ఆర్.ఆండ్.బి రహదారికి మరమ్మతుల కోసం నిధులు మంజూరు అయినా కాంట్రాక్టరు నిర్లక్ష్యం కారణంగా పనులు మొదలు కావటంలేదు. నెలలు గడుస్తున్నా ఇదిగో .. అదిగో అంటు అధికారులు కాలయాపన చేస్తున్నారు. సురంగల్ నుండి శ్రీరామ్‌నగర్ రూటులోని బీటి రోడ్డు కూడా పూర్తిగా ధ్వంసమైంది. వర్షాలకు చెట్లపొదలు పెరిగి రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. అభివృద్ధి చేయాలని స్థానికులు దీర్ఘకాలంగా కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. మొయినాబాద్‌కు రావాలంటే 7 కి.మీ ప్రయాణించాలని.. అయితే రహదారి దుస్థితి మూలంగా దాదాపు 16 కి.మి చుట్టు తిరిగి రాకపోకలు చేయాల్సి వస్తోందని శ్రీరామ్‌నగర్ గ్రామస్తులు తెలిపారు. రోడ్లు ఇంత దయనీయస్థితిలో ఉంటే ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగటంలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూసి కష్టాలు పడుతూ ఉండేకంటే తలోచేయి వేసి స్వచ్ఛందంగా రహదారిని సరి చేసుకుందామని నిర్ణయించామని.. అనుకున్నదే తడువు.. ఫామ్‌హౌస్ నిర్వాహకుల సహకారంతో మొరం మట్టి తెచ్చుకుని దాదాపు రెండు కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చుకున్నామని వివరించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ ఎన్నికలప్పుడు హామీల వర్షం కురిపించిన రాజకీయ నేతలు ఆ తర్వాత తమ ముఖం చూడలేదని తెలిపారు. ఈ కార్యాక్రమంలో బిజెపి నాయకులు గుమ్మాల సీతారాం రెడ్డి, బోర్ర జెగన్. పాషం బాల్‌రాజ్ తధితరులు పాల్గొన్నారు.

## దుద్యాల్ మండలానికి రూ.7,600 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుని అక్కడి నుండి నేరుగా పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హకీంపేట్ గ్రామ ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన పాలభిషేకం కార్యక్రమంలో నియోజకవర్గంలోని బొంరాస్ పేట్, కోస్గి, దుద్యాల్ మండలాలకు చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని ముఖ్యంత్రికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ, కొడంగల్ నియోజవర్గాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే లగచర్లకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే తపనతో ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. అందుకు తగ్గట్టుగానే అభివృద్ధి ప ులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, ఉపాది హామి పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రదాన కార్యదర్చి రాంచంద్ర రెడ్డి, ముఖ్యమంతి సన్నిహితుడు గజ్జల నర్సింహా రెడ్డి, మండల నాయకులు పుర్ర పెంటయ్య, సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరెందర్ రెడ్డి, బిచ్చి రెడ్డి, చాకలి శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, కావలి సాయిలు, మంచె అంజనేయులు, జయరాములు, నర్సిములు, వెంకట్ రెడ్డి, యుగందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బ్యాగరి నర్సింహా, రాహుల్ నాయక్, పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు, వివిద గ్రామాలకు చెందిన నాయకులు పలువురు పాల్గొన్నారు.

**-ముఖ్యమంత్రికి లగచర్ల రైతులు పాలాభిషేకం....**

పారిశ్రామిక వాడ ఏర్పాటు కొరకు భూములు ఇచ్చిన రైతులే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతి రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. భూములు తీసుకున్నందుకు లగచర్ల, పోలేపల్లి, హకీంపేట్ గ్రామానికి చెందిన రైతులు ముఖ్యంత్రిపై ఎంతో కోపంతో ఉన్నరని ఇనాళ్లుగా భావించారు. కానీ ఈ రోజు వారే స్వయాన పాలభిషేకం చేయడంతో అంత ఆశ్చర్యానికి గురయ్యారు. భూములు తీసుకున్న పర్వలేదు.. అభివృద్ధి చేస్తున్నందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చామని పలువురు రైతులు వారి మాట్లల్లోనే చెప్పారు. దీంతో భూములు తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రుణం తీర్చుకుంటున్నారనే భావన పలువురు రైతులు వ్యక్తం చేశారు.

**-స్వార్థం కొరకు మా రైతులను బలి చేశారు....**

బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారి స్వార్థం కొరకు లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటిబండ తండా, పులిచర్ల కుంట తండాకు చెందిన మా ప్రాంత రైతుల ు బలి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడు గజ్జల నర్సింహారెడ్డి అన్నారు. కేటీఆర్, నరెందర్ రెడ్డిలు అనవసరంగా మా ప్రాంత రైతుల ు రెచ్చగొట్టారన్నారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్ వైపు కనీసం ఒక చూపు కూడ చూడలేదన్నారు. ముఖ్యమంత్రి వేల కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే కొందరు నాయకులతో ఆసత్య ప్రచారాలు చేస్తున్నారని వాపోయారు. దమ్ముంటే కొడంగల్ నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధి ప ులు ఎక్కడున్నాయో చూపెట్టాలని సవాల్ విసిరారు. నిధులు తెచ్చిన అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని, ఇక ండి కొడంగల్ లో మీ ఆనవాళ్లు కూడ కనిపంచవని వ్యాఖ్యనించారు.

**-మండలానికి మంజూరైనవి....**

పలు విద్యా వ్యస్థలకు సంబంధించి నిర్మాణాల కొరకు రూ.681 కోట్లు, ఎండోమెంట్ శాఖకు సంబంధించి నిర్మాణాల కొరకు రూ.50.155 కోట్లు, పారెస్ట్ అభివృద్ధికి సంబంధించి రూ. 5.63 కోట్లు, ఐఅండ్ సీఏడీకి సంబంధించి రూ.2953.98 కోట్లు, లేబర్ ఎంప్లాయ్మెంట్ కొరకు రూ. 42 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి సంబంధించి రూ. 2.30 కోట్లు, ఎమ్ అండ్ యూడికి సంబంధించి రూ.635.78 కోట్లు, మెడికల్ అండ్ హెల్త్ కు సంబంధించి రూ.229.97 కోట్లు. మిషన్ భగీరథకు సంబంధించి రూ. 1.04 కోట్లు, పోలీస్ వ్యవస్థకు సంబంధించి రూ. 74 లక్షలు. పీఆర్ అండ్ ఆర్డీ కి సంబంధించి 1276 కోట్లు, ఆర్‌అండ్ బీకి సంబంధించి రూ. 1701.95 కోట్లు, స్పోర్ట్స్ సంబంధించి రూ.98 లక్షలు. గిరిజన సంక్షేమానికి సంబంధిది 8.63 కోట్లు, మహిళ సంక్షేమం తదితర అభివృద్ధి ప ులకు నిధులు కేటాయించారు.

## నిర్మలమైన మనస్సుతో ఉంటే జీవితం బంగారుమయం : డాక్టర్ అమిర్ క్విర్ కెఫిర్

**చిక్కడపల్లి ,నవంబరు 4 ప్రభాతవార్త :** కుటుంబంలో పరస్పరం అవగాహనా, నిర్మలమైన మనస్సుతో ఉంటె జీవితం బంగారుమయం అవుతుందని ప్రపంచప్రసిద్ధ సంస్థాగత కన్సల్టెంట్, నాయకత్వ నిపుణుడు అమిరర్ గ్రూప్ వ్యవస్థాపకుడు డాక్టర్ అమిర్ క్విర్ కెఫిర్ అన్నారు. మంగళవారం బాగ్ లింగంపల్లి డా. బి. ఆర్. అంబేద్కర్ విద్య సంస్థల ఆధ్వర్యంలో"నాన్‌ఫ్లిక్ట్ రిజల్యూషన్ - ది ఆర్ట్ ఆఫ్ ఎవ్రిడే పీస్ మేకింగ్ అనే అంశంపై ఒక అవగాహనాత్మక ప్రేరణాత్మక సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అమిర్ క్విర్ కెఫిర్ మాట్లాడుతూ ముఖ్యంగా వ్యక్తిగత కుటుంబ విభేదాలను సహానుభూతి, పరస్పర గౌరవం, నిర్మలమైన సంభాషణ ద్వారా పరిష్కరించే మార్గాలపై దృష్టిని సారిస్తే మంచి ఫలితాలుంటాయన్నారు.నాన్‌ఫ్లిక్ట్" పద్ధతి ద్వారా విభేదాలను అవగాహన అభివృద్ధికి దారితీసే అవకాశాలుగా మార్చుకోవచ్చని వివరించారు. కార్యక్రమం లా కాలేజ్ ప్రిన్సిపల్ డా. సృజన, ప్రిన్సిపల్ విటలాచార్య, డి. సంతోష్ , హెచ్.ఆర్. విభాగానికి చెందిన శ్రీమతి సునీత తదితరులు డా. అమీర్ క్విర్ లను సన్మానించారు.



ప్రసంగిస్తున్న ప్రపంచప్రసిద్ధ సంస్థాగత కన్సల్టెంట్ డాక్టర్ అమిర్ క్విర్ కెఫిర్

## కొర్రీలు పెట్టకుండా పత్తిని కొనండి

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని సీసీఐ వారు నిర్ణయించడం జరిగిందని, ఈ తేమ శాతాన్ని 12 నుంచి 16 శాతం వరకు వెసులుబాటు కల్పించాలని ఆయన సీసీఐ వారిని కోరారు. ఈ విషయమై సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యత పేరిట పత్తిని తిరస్కరించకుండా కొ నుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2025-26 సంవత్సరానికి పత్తి కనీస మద్దతు ధర రూ.8,110 మద్దతు ధరను నిర్ణయించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,46,131 ఎకరాలలో పత్తి సాగు చేయడము జరిగిందని, సుమారు 2,46,725 మెట్రిక్ ట న్నుల పత్తి దిగుబడి అధికారులు అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 50 వేల మంది రైతులు పత్తి ని సాగు చేస్తున్నారని, వికారాబాద్ జిల్లాలో మొత్తం (14) పత్తి మిల్లుల ద్వారా మొత్తం 14 సీసీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్రప్రభుత్వం స్లాట్ బుకింగ్ విదానము (కపాస్ కిసాన్ యాప్) ద్వారా పత్తి కొ నుగోలు చేయుటకు నిర్ణయించిందని, దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, అన్ని జిల్లాల్లో రైతులకు అవగాహన కొరకై ఎఇఓ, వ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అన్ని గ్రామాల యందు కరపత్రాల ద్వారా, మీడియా ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్లాట్ బుకింగ్ విదానములో ప్రస్తుతం ఎకరాకు 11 క్వింటాల్ల పత్తి ని విక్రయించే వెసులుబాటు ఉండేదని, ప్రస్తుతం ఎకరాకు 7 క్వింటాల్ల పత్తి ని మాత్రమే విక్రయించడానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ నిబంధనను కేంద్రం ఎత్తివేయాలని, ఎల్1, ఎల్2, ఎల్3 నిబంధన సైతం తీసివేసి రైతులు ఎంత పత్తిని విక్రయిస్తే ఆ మేరకు పత్తి కొనుగోలు చేసేలా ఎంపీలతో కలిసి కేంద్రానికి విన్నవిస్తామని పేర్కొన్నారు. పత్తి కొనుగోలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సీసీఐ కొనుగోలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు జరిగే విధంగా మధ్యవర్తిగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. పతినత కొనుగోళ్ళ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఉపేక్షించేది లేదని ఆయన వెల్లడించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిదిలోని 34 వార్డులకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, పాల్గొన్నారు.

## దారిదోపిడీలకు పాల్పడ్డ ఐదుగురు అరెస్ట్

**-నిందితుల నుంచి రెండు కుత్తలు, సెల్‌ఫోన్లు,నగదు స్వాధీనం**

**కంటోన్మెంట్,నవంబరు 4 ప్రభాతవార్త :** మద్యానికి బానిసలుగా మారిన స్నేహితుల ముఠా దాడి దోపిడీలకు పాల్పడుతున్న ఐదుగురిని బేగంపేట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం సికింద్రాబాద్‌లో ఏర్పాటు విలేకర్ల సమావేశంలో డిసిపి సాధన రష్మి పెరుమాల్ మాట్లాడుతూ మడ్‌పోర్ట్ ప్రాంతానికి చెందిన వన్నం రాజేశ్ 18 ఆటో డ్రైవర్, బోయ నర్సిహ్మా, చెత్త డంపింగ్ వర్కర్, జెబిఎస్ సమీపంలోని పికెట్ ప్రాంతానికి చెందిన, బి.కార్తీక్ 18,పరశరామ్, శివ,సీసీఎల్ అనే వ్యక్తులు స్నేహితులు కలిసి ప్రతి రోజు మద్యం సేవించి దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. ఈ నెల 3వ తేదీన కళ్యాన్ అనే వ్యక్తి తన స్నేహితుడు గోపిని జెబిఎస్ సమీపంలోని మెట్రో ఫిల్లర్ నెం 918 వద్ద వదిలేశాడు. అతన్ని రాజేశ్,నర్సింహ్మా,కార్తీక్,శివలు మద్యం సేవించి కత్తులు చూపించి డబ్బులు డిమాండ్ చేశారు. అతని జెబులో ఉన్న 28 వేల 500 రూపాయలను బలవంతంగా లాక్కొని ఆటోలో జెబిఎస్ వైపు పారిపోయారు. బాధితుడు కళ్యాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీపుటేజీల ఆధారంతో వారిని 24 గంటల్లో పట్టుకొని అరెస్టు చేశారు. దారిదోపిడీలకు పాల్పడుతున్న వీరు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో దారి దోపిడీలకు పాల్పడినట్లు గుర్తించినట్లు వారు తెలిపారు. నిందితుల నుంచి రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్లు, నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఘటనలు ఎదురైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డిసిపి సూచించారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తర మండలం డిసిపి రష్మి పెరుమాల్

## వాగులో ఐదు మేకలు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

అకస్మాత్తుగా కుమ్మరి వాగు ఉద్రిక్తంగా ప్రవహించింది. అక్కడ మేకల ు మేపుతున్న ఆసిఫ్ తన 12 మేకలతోసహా వాగు మధ్యలో చిక్కుకున్నాడు. గమనించిన స్థానికులైన ఉమర్, అఫ్రిది, గఫ్ఫార్‌లు హుటాహుటిన స్పందించి ఆసిఫ్‌తో పాటు ఏడు మేకలను తాడు సహాయంతో రక్షించారు. మిగిలిన ఐదు మేకలు వాగులో కొట్టుకుపోయాయి. ప్రాణాలకు తెగించి సాహసం ప్రదర్శించిన యువకులను స్థానికులు అభినందించారు.

# నేడు విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

**-రామాలయంలో పునఃప్రతిష్ట పూజలు**



ఎదులాబాద్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం

**ఘట్‌కేసర్, నవంబరు 4 ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం శ్రీఆంజనేయస్వామి పునఃప్రతిష్ట, సుదర్శన శిఖర ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం జరుగనుంది.

ఆలయంలో గత రెండు రోజులుగా ప్రతిష్టాపన పూజలు వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ప్రతిష్టామూర్తుల మూలమంత్ర జపానుష్టానము, ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం, మూలమంత్ర విధానేని హోమాలు, ధాన్యాదివాసం, పుష్పాధివాసం, మంగళహారతి, మంత్రపుష్పం, సాయంత్రం మన్యసూక్త పారాయణం, ప్రతిష్టామూర్తుల మూమంత్ర జవానుష్టానము, కళాన్యాసము, శయ్యాధివాసం తదితర పూజలు చేశారు. ఆలయ గౌరవ అధ్యక్షులు కొండల వెంకటక్రిష్టారెడ్డి, చీకోటి బాలేశం, యావపురం శ్రీనాధరావు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఇంగువ సీతారాజ్యలక్ష్మి, పూర్వ ఆలయ అర్చకులు చీదుల రాములు, అర్చకులు తిరువడందం పొరెత్తి శేషాచార్యులు పర్యవేక్షణలో ప్రతిష్టా పూజలు చేస్తున్నారు. న్యాయవాది యావపురం శ్రీనాధరావు, తుదిగని రాజలింగంల ఆధ్వర్యంలో ఆలయానికి ధ్వజస్తంభాలను ఏర్పాటు చేయిస్తున్నారు. కంచి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతీ ఉపదేశాయులు చండీ, ఈశ్వర ఉపాసకులు బ్రహ్మశ్రీ మోత్కూరి వాసుదేవశర్మ బృందంతో యాజ్ఞక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు ప్రతిష్టామూర్తులను ఊరేగింపు జరిపి హోమాలు పూర్తి చేసి శుభముహుర్తంలో ప్రతిష్టామూర్తుల యంత్రస్థాపన, ప్రతిష్టాపన పూర్ణాహుతి చేస్తామని ధర్మకర్తలు తెలిపారు. ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు సీతారామచంద్రస్వామి/శివపార్వతుల కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా యువజన ఉత్సవాలు

## విజేతలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేసిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా







.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన యువజన ఉత్సవాలు, పోటీలలో రాణించిన విజేతలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేసిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, పాల్గొన్న డిఆర్‌ఓ హరిప్రియ,జిల్లా అధికారులు దామోదర్‌రెడ్డి, వినోద్‌కుమార్, తదితరుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 4 ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా యువజన ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ,యువకులకు వివిధ రకాలు పోటీలు నిర్వహించారు. డిఆర్‌ఓ హరిప్రియ ఈ పోటీలను ప్రారంభించారు. ముగింపు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పాల్గొని విజేతలకు సర్టిఫికెట్స్‌ను అందజేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి, జూనియర్ కళాశాలల నుంచి, డిగ్రీ కళాశాలల నుంచి సుమారు 600మంది వరకు విద్యార్థులు వివిధ జానపద నృత్యబృందం, పాటల బృందం, కవిత్వం, కథ రచనా, పెయింటింగ్, ఉపన్యాసం, ఇన్నోవేషన్‌ట్రాక్ పలు పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి, రెండవ స్థానంలో రాణించిన వారికి సర్టిఫికెట్స్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లా యువజన,క్రీడల అదికారి దామోదర్‌రెడ్డి పాల్గొనగా, న్యాయమూర్తులుగా జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్ వ్యవరించారు. పలువురు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రగతి చక్రం పురస్కారాలు అందుకున్న మేడ్చల్ డిపో కండక్టర్లు, డ్రైవర్లు

## ప్రగతి చక్రం పురస్కారాలు

**మేడ్చల్, నవంబరు 4 ప్రభాతవార్త :** మేడ్చల్ బస్ డిపోలో మంగళవారం ప్రగతి చక్రం పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంవత్సరంలోని జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లకు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటనేన్స్ చేసిన మెకానిక్, శ్రామికలను ఈ సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ అపర్ణ కల్యాణి శాలువాతో సన్మానించి ప్రసంశా పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎ.సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, డి యం ఆఫీస్ సూపరింటెడెంట్ పి.ఎస్.ఎన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు



జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**జిల్లేడు చౌదరిగూడెం,నవంబరు 4 ప్రభాతవార్త :** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. పాఠశాలకు చెందిన నౌరిన్ వ్యాసరచణ, వినయ్ ఉపన్యాసం, నవీన్ క్విజ్ పోటీలలో తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా క్రీడా మహోత్సవాలు

**శంకర్‌పల్లి, నవంబరు 4 ప్రభాతవార్త :** శంకర్ పల్లి నారాయణ హై స్కూల్ లో మంగళవారం క్రీడా మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐలు శ్రీశైలం, దేవేందర్, పీ ఏ సి ఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, హాజరయ్యారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచి శారీరక వ్యాయామానికి క్రీడలు ఎంతో అవసరమని తెలియజెప్పి విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి ఏజీఎం వల్లి కుమార్ కోఆర్డినేటర్స్ కనకరాజు, అనూష, వనిత, ప్రిన్సిపాల్లు దివ్య, లక్ష్మణ్, తెరిసా, స్వర్ణ, రాణి, డిన్స్, వైస్ ప్రిన్సిపాల్, ఏవోస్, పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన బిసిలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందే

బక్కని నర్సింహులు





షాబాద్ లో చేస్తున్న బిసి రిజర్వేషన్ సాధన సమితి రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బక్కని నరసింహులు

**షాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త :** జనాభా ప్రాతిపదికన బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి షాబాద్లో నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష మంగళవారంతో 24వ రోజుకు చేరింది. ఈ దీక్షకు ఆయన సంఘీభావం తెలి పారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న బిసిలు రాజకీయాల్లో రాణించాలం టే వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బిసిలు తమ న్యాయమైన హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి అన్ని రాజకీయ పార్టీ నాయకులు మద్దతు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. బిసిలకు రావాల్సిన రిజర్వేషన్ శాతాన్ని కొందరు రాజకీయం చేస్తూ తమ స్వలాభం కోసం మాత్రమే మాట్లాడుతున్నారన్నారు. వారు చేస్తున్న కుట్రలను బిసిలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిలకు రాజకీయాల్లో స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు తదితరులు ఉన్నారు.

## దళిత విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందక ఆర్థిక ఇబ్బందులు

..రాష్ట్ర దళిత సమాఖ్య అధ్యక్షులు బిఎన్.రాంమోహన్

**శామీర్‌పేట, నవంబరు 4 ప్రభాతవార్త :** దళిత (ఎస్సీ) విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజురియింబర్స్‌మెంట్ ప్రభుత్వం నుంచి అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్స్, ఫీజురియింబర్స్‌మెంట్‌కు సంబంధించి నిధులను విడుదల చేయాలని రాష్ట్ర దళిత సమాఖ్య అధ్యక్షులు బిఎన్.రాంమోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థులు ఉన్నత విద్యను చదువుకోవటానికి ఆర్థికంగా పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్స్,ఫీజురియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతుందని దీని వల్ల విద్యార్థులకు మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పలువురు విద్యార్థులు వివిధ రకాల ఉన్నత విద్యను చదువుతున్నారని, పరీక్షల ఫీజు, ఇతర ఫీజులు చెల్లించాలన్నా ఇబ్బందులు పడుతున్నట్లు, ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్నారని వెంటనే స్కాలర్‌షిప్స్,ఫీజురియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసి ఎస్సీ కమ్యూనిటీ వర్గాల విద్యార్థులను ఆదుకోవాలని, ఉన్నత విధ్యను అభ్యసించేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని బిఎన్ రాంమోహన్ సూచించారు.

## రేషన్‌డీలర్ల నియామకాలకు దరఖాస్తుల స్వీకరణ

..కీసర రెవెన్యూ డివిజన్ అధికారి ఉపేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 4 ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలోని కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగ ఉన్న రేషన్‌డీలర్ల నియామకాలకు ధరఖాస్తులు కోరుతున్నట్లు కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. దీనికి సంబంధించి నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. కీసర డివిజన్‌లో ఆసక్తిగల వారు తమ ధరఖాస్తుతో తగిన సర్టిఫికెట్లతో పత్రాలపై గెజిటెడ్ అధికారిచేత అటెస్టెడ్ చేయించాలని ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5గంటలలోపు కీసర రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ధరఖాస్తులను అందజేయాలని ఆయన సూచించారు. ఖాళీగ ఉన్న 15చౌకధర దుఖాణాలకు డీలర్ల నియామకాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. మేడ్చల్ మండలంలో..పూడురు-1, శ్రీరంగవరం, సుతారిగూడ, కీసర మండలంలో దమ్మాయిగూడ (ఓల్డ్ విలేజ్,దమ్మాయిగూడ,జర్నలిస్టు కాలనీ,విఆర్ఆర్ కాలనీ,భాగ్యనగర్ కాలనీ, ఇందిరమ్మకాలనీ), దమ్మాయిగూడ (వాయుశక్తి కాలనీ, అయ్యప్పకాలనీ, సిద్దార్థకాలనీ), దమ్మాయిగూడ (రాజ్‌సుఖ్‌నగర్, ఈస్ట్‌గాంధీనగర్, శ్రీనివాస్ నగర్‌కాలనీ,ఎస్.సి.కాలనీ), అహ్మద్‌గూడ ఆర్‌జికె కాలనీ, రాంపల్లి, ఘట్‌కేసర్ మండలంలో.. ఘట్‌కేసర్-1, ప్రతాపసింగారం, మేడిపల్లి మండలంలో ..బోడుప్పల్ (మారుతినగర్‌కాలనీ, హనుమాన్ దేవాలయం దగ్గర), బోడుప్పల్ (ఈస్ట్‌బాలాజీహిల్స్, అయ్యప్పస్వామి దేవాలయం దగ్గర), బోడుప్పల్ (అంబేద్కర్‌నగర్‌కాలనీ, బస్తీ దావాఖాన దగ్గర), కాప్రా మండలంలో..జవహర్‌నగర్ (2బిహెచ్‌కె కాలనీ, వికలాంగుల కాలనీ,జవహర్‌నగర్-ఫేజ్3), శామీర్‌పేట మండలంలో..తూంకుంట ఆయా ఖాళీగ ఉన్న రేషన్‌షాపులకు డీలర్లను నియమించటానికి కీసర ఆర్డీఓ ఉత్తర్వులు జారీ చేశారు. కీసర ఆర్డీఓ కార్యాలయంలో, ఆయా మండలాల్లో డీలర్ల నియమకానికి సంబంధించి రిజర్వేషన్లు, మరిన్ని వివరాలకు సంబంధిత రెవెన్యూ అధికారులను ఆసక్తి ఉన్న వారు సంప్రదించవచ్చు.

# 12 దుకాణాలు మెడికల్ షాప్‌లపై షోకాజ్ నోటీసులు

## ఆమనగల్లులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ఆమనగల్లు, నవంబరు 4 ప్రభాతవార్త :** ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల్లో మంగళవారం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆరుగురు సభ్యుల డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ స్రవంతిరెడ్డి, అన్వివేశ్, శ్వేతబిందు, శైలజ, రష్మీ, నాగరాజులతో కూడిన ప్రత్యేక బృందం నాలుగు మండలాల్లో విస్త్రతంగా పర్యటించి దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలు మెడికల్ దుకాణాలను గుర్తించిన అధికారులు శాఖాపరమైన షోకాజ్ నోటిసులు ఇచ్చారు. కాగా రంగారెడ్డి జిల్లా జోన్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో దాడులు కొనసాగాయి. నాలుగు మండలాల్లో 12 దుకాణాలు నిబంధనలు ఉల్లఘిస్తున్నట్లు గుర్తించిన అధికారులు షోకాజ్ నోటిసులు జారీ చేశారు. ఈసంధర్భంగా ఆయా మెడికల్ దుకాణాల్లో పలు రికార్డులు, మందులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకనుగుణంగా మెడికల్ దుకాణాలు నిర్వహించాలని విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మెడికల్ దుకాణాల రికార్డులను పరిశీలిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

# పొదుపుతోనే జీవితానికి మలుపు

## సెల్ఫ్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వర్ణలత





మహిళా సమాఖ్య శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న స్వర్ణలత

**నందిగామ, నవంబరు 4 ప్రభాతవార్త :** పొదుపుతోనే జీవితానికి మలుపు అని ప్రతి ఒక్కరూ పొదుపు చేస్తేనే భవిష్యత్ తరాలకు మేలు చేసిన వారం అవుతామని తెలంగాణ సెల్ఫ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ అధికారి స్వర్ణలత పేర్కొన్నారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో రెండు రోజులపాటు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలు పంచ సూత్రాలు పాటించాలని సూచించారు. ప్రతినెల స్వయం సహాయక సంఘాలు సమావేశాలు నిర్వహించుకోవడం, పొదుపు పట్ల అవగాహన పెంచుకోవడం, అప్పులు ఇచ్చుకోవడం, వసూలు చేసుకోవడం, పుస్తకాలు రాసుకోవడం చేయాలనే వాటిపై వివరించారు. 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలను గుర్తించి కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీటితోపాటు వికలాంగుల సంఘాలు, వృద్ధుల సంఘాలు, కొత్త సంఘాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు హైమావతి, కావేరి, ఏటీఎం భగ్వవతు, సమైక్య ఓబీలు అపరంజిత, అరుంధతి భాగ్య, అరుణ, అనురాధ, అర్చన వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన యువకులు

**ధారూరు, నవంబరు 4 ప్రభాతవార్త :** ధారూర్ మండల కేంద్రంలోని కోట్ పల్లి చౌరస్తా వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై పెద్ద పెద్ద ఏర్పడ్డాయి. ఓ యువకుడు సైతం ద్విచక్రవాహనంపై నుంచి కింద పడి తలకు గాయాలు అయ్యాయి. దీన్ని గమనించిన స్థానిక యువకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, కుమ్మరి రాము, గట్టేపల్లి అశోక్,రాజు తదితరులు కలిసి గుంతల ఎ మంగళవారం పొడ్చారు. దీంతో స్థానికులు అభినందించారు.

ధారూర్ లోని కోట్ పల్లి చౌరస్తా వద్ద గుంతలు పూడ్చుతున్న యువకులు



# గురుకుల్‌లో విద్యార్థులకు నీటిఫిల్టర్ ప్రారంభం

-మాజీ ఎంపిపి వైఎస్ఆర్ ప్లాంట్‌కు మరమ్మతు

-జిపిఎస్ సభ్యుల కృషి అభినందనీయం

**ఘట్‌కేసర్, నవంబరు 4 ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాసంస్థలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిఒక్కరూ సహకారం అందించాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురుకుల్ విద్యాసంస్థలో మంగళవారం నీటి శుద్ధి ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. గతంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవ లక్ష్మణ్ సూచన మేరకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జిసి సౌజన్యంతో గురుకుల్‌కు వాటర్‌ఫిల్టర్‌ను మంజూరు చేసి ఏర్పాటు చేయించారు. ఫిల్టర్ పనిచేయక త్రాగునీటికి విద్యార్థులు, టీచర్లు ఇబ్బందులు పడుతుండటంతో మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి చొరవ తీసుకొని తన సొంత ఖర్చులతో ఫిల్టర్‌కు మరమ్మత్తు పనులు చేయించి మంగళవారం అందుబాటులోకి తెచ్చారు. మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, జిపిఎస్ కన్వీనర్ అంకం సురేశ్‌కుమార్‌లతో కలిసి సుదర్శన్‌రెడ్డి వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించి నీటిని పంపిణీ చేశారు. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించి విద్యార్థులతో మాట్లాడి వారికి సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. గురుకుల్ రైల్వేగేట్ ప్రహారిగోడ అసంపూర్తిగా ఉండటంతో కందకట్ల మాధవరెడ్డి తన సొంత ఖర్చులతో కడీలను నాటించి ఇనుప కంచెను ఏర్పాటు చేయించారు. గురుకుల్‌లో చదివిన పూర్వవిద్యార్థులు, గురుకుల్ పరిరక్షణ సమితి సభ్యులు తమ వంతు సహకారం అందిస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వేముల సంజీవగౌడ్, మాజీ కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, నాయకులు కందకట్ల సుదర్శన్‌రెడ్డి, బచ్చు నగేశకుమార్‌గుప్తా, ఎం.ఎ.ఖలీల్‌అక్రమ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గురుకుల్‌లో త్రాగునీటి ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపిపిలు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

## కార్తీక పౌర్ణమికి శైవక్షేత్రాలు ముస్తాబు

**ఘట్‌కేసర్, నవంబరు 4 ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి పర్వదినానికి శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు శివాలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీకపౌర్ణమి సంద ర్భంగా ప్రజలు తమ ఇళ్లలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకునేందుకు ఇంటిని సిద్ధం చేశారు. ఘట్‌కేసర్‌లోని శృంగేరిపీఠం శ్రీహరి హర భవాని క్షేత్రం, లింగాలకుంట శ్రీనాగలింగేశ్వం స్వామి, శివారెడ్డిగూడ శ్రీప్రసన్న వీరాంజనేయ మల్లిఖార్జునస్వామి, ఎన్ఎఫ్‌సీ నగర్ శ్రీవిశ్వేశ్వరగిరి క్షేత్రం, శ్రీరామకళ్యాణ కామేశ్వరీ ఉమా రామలింగేశ్వరస్వామి, కొండా పూర్ శివాలయం, ఎదులాబాద్‌లోని శ్రీభ్రమ రాంబికామల్లిఖార్జునస్వామి, శివాలయం తదితర దేవాలయాల్లో కార్తీకపౌర్ణమికి అలంకరణ చేసి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. శివస్వామికి ఉదయం నుంచి అభిషేకాలు, అర్చన, సాముహిక అభిషేకాలు, సాయంత్రం కార్తీక దీపారాధన చేస్తామని నిర్వహకులు తెలిపారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో బంతిపూలు, పండ్లు, కొబ్బరికాయలు, పూలు, ఉసిరికాయలు, పూజాసామాగ్రి, మట్టి ప్రమిదల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రజలు 365 వత్తులను వెలిగించి శివారాధన చేసేందుకు సిద్ధమవుతున్నారు.



## నేడు ఉమారామలింగేశ్వరస్వామికి సాముహిక అభిషేకం

**ఘట్‌కేసర్, నవంబరు 4 ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామకళ్యాణకామేశ్వరీ దేవస్థానంలోని శ్రీఉమారామలింగేశ్వరస్వామికి బుధవారం కార్తీక పౌర్ణమి సందర్బంగా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 4:30 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు సాముహిక అభిషేకాలు నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## నేత్రపర్వంగా సాగిన ఆకాశదీపోత్సవం

**చిక్కడపల్లి , నవంబరు 4 ప్రభాతవార్త :** వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్నా కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని ఆకాశదీపోత్సవ కార్యక్రమం నేత్రపర్వంగా నిర్వహించారు.

ఆలయం చైర్మన్ జానకి సుధాకర్, ఈఓ మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆకాశదీ పోత్సవం వేడుకలలో చిక్కడపల్లి పోలీస్ సబ్ డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ ఎల్.రమేష్ కుమార్ హాజరై ఆకాశ దీపోత్సవం పాల్గొన్నారు.

## ఆలయాలకు కార్తీక శోభ

**మోమిన్‌పేట్, నవంబరు 4 ప్రభాతవార్త :** నేడు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని ఆలయాలు ముస్తాబౌవుతున్నాయి. సంవత్సరానికి ఒకసారి కార్తీక మాస పౌర్ణమి రోజు అతి పవిత్రమైన దినంగా హిందువులు భావిస్తారు. క ఎక నేడు మండల పరిధిలోని ఎన్కతల శనీశ్వరాలయం మరియు వెల్చాల్ శ్రీ లక్ష్మీ నరసింహ్మా స్వామి ఆలయం, రాళ్లగుడుపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయం, మండల కేంద్రంలో గల వెంకటేశ్వరాలయం, విఠలేశ్వర ఆలయం, సంగమేశ్వర ఆలయం, మాణిక్యప్రభు ఆలయం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, నోములు, వ్రతాలు నిర్వహిస్తారు. కావున ఆలాయాలన్ని ముస్తాబవుతున్నాయి.



## టేకుల్‌పల్లి గ్రామాన్ని సందర్శించిన ట్రాన్స్‌కో డిఈ

**మోమిన్‌పేట్, నవంబరు 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో విద్యుత్ అంతరాయం లేకుండా మాడల్ విలేజ్ గా తీర్చిదిద్దేందుకు గ్రామాన్ని సందర్శించామని వికారాబాద్ విద్యుత్ శాఖ డీఈ సంజీవి, ఏడిఇ సత్యనారాయణ రెడ్డిలు తెలిపారు. మంగళవారం టేకులపల్లి గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతు విద్యుత్ లేకపోతే అనేక సమస్యల ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రస్తుతం మానవ మ నుగడకు విద్యుత్ సరఫరా లేనిచో ఏ పని చేయలేని పరిస్థితుల్లో ఉంది కాబట్టి విద్యుత్ సరఫరా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడానికి మండలంలోని టేకులపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహేందర్ చారి, మాజీ సర్పంచులు గ్రామ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, పర్మయ్య, మాజీ ఎంపిటిసి భాస్కర్, నాయకులు వెంకటేశం, నరేందర్ గౌడ్, సిరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి

-ఏపీఎం వెంకన్న

**దౌల్తాబాద్,నవంబరు 4 ప్రభాతవార్త :** గ్రామంలో ఉన్నటువంటి మహిళా సంఘాలను బలోపేతం చేయాలని దౌల్తాబాద్ మండల ఏపీఎం వెంకన్న అన్నారు.దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యక్రమంలో మంగళవారంరోజు ఏపీఎం వెంకన్న ఆధ్వర్యంలో సిఆర్‌పి లకు,మహిళా సంఘాలకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎపిఎం మాటాడుతూ..గ్రామాలలో ఉన్నటువంటి గ్రామ మహిళ సంఘాలను బలోపేతం చేయాలని,18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలు మహిళా సంఘంలో చేరేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు హరి నారాయణ,బాల్‌రాజ్,రాజు,మహిళా సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీకర్‌సెక్షన్ కాలనీలకు మంచినీటిని సరఫరా చేయాలని ఎండికి వినతి



బండ్లగూడ కార్పోరేషన్ ఒకటో వార్డులో ఉన్న వీకర్ సెక్షన్‌ల కాలనీలో మంచినీటిని సరఫరా చేయాలని జల మండలి ఎండికి వినతిపత్రం ఇస్తున్న మాజీ కార్పోరేటర్ చంద్రశేఖర్.

**నార్సింగి, నవంబరు 4 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ ఒకటో వార్డులో ఉన్న వీకర్ సెక్షన్ కాలనీలకు మంచినీటిని సరఫరా చేయాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ మంగళవారం జల మండలి ఎండి అశోక్‌రెడ్డికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశే ఖర్ మాట్లాడుతూ ఒకటో వార్డులో ఉన్న వెంకటేశ్వర కాలనీ, విద్యానగర్ ఫేజ్-2, దత్తాత్రేయ నగర్ కాలనీలు ఏర్పడి రెండు దశాబ్దాలు అవుతున్నా నేటికీ మంచినీటి కనెక్షన్ ఇవ్వలేదన్నారు. అన్ని కాలనీలతో సమానంగా వీకర్ సెక్షన్ కాలనీల ప్రజలు ఆస్థిప న్ను చెల్లిస్తున్నా అధికారులు ఎందుకు మంచినీటి సరఫరా చేయ డంలో వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. అనేకమార్లు జల మండలి అధికారులను కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరినా ఎవరూ స్పందించడం లేదని, చివరిగా ఎండిని కలిసి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఎండి అశోక్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, వీలైనంత త్వరగా మంచినీటిని సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారని చంద్రశేఖర్ వివరించారు.

## విజయనగర్ కామర్స్ విద్యార్థికి రెజ్లింగ్ రజత పథకం

**నాంపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త :** ఉస్మానియా విశ్వవిద్యాల యం పరిధిలోని ఇంటర్ కళాశాలలకు నిర్వహించిన రెజ్లింగ్ టోర్నీలో విజయనగర్ కాలనీ కామర్స్ కళాశాల డిగ్రీ విద్యార్థి పి.రోహన్ అద్భుత ఆటను ప్రదర్శించి తన సత్తాచాటుకున్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ టోర్నీలో రోహన్ 55కిలోల బరువు విభాగం రెజ్లింగ్ పోటీల్లో రజత పథకా న్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి.రమణమూర్తి రోహన్‌ను ఎంతగానో అభినందించారు. ముమ్మందు మరింత మెరుగైన ఆటతీరుతో మరెన్నో విజయాలు,ప థకాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు,రోహన్‌ను అభినందనలతో ముంచెత్తారు.

# శుభ్రత పాటించని హోటళ్లు

## తనిఖీ చేయని అధికారులు


ఇడ్లీలో వెంట్రుకలు

**ఘట్‌కేసర్, నవంబరు 4, ప్రభాతవార్త:** హోటళ్లలో శుచి, శుభ్రతను పాటించడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ ప్రజా ఆరోగ్య అధికారులు తనిఖీలు చేయకపోవడంతో హోటళ్ల నిర్వహకులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్, బేకరీ, టిఫిన్ సెంటర్లలో నాణ్యత లేని ఆహారాలు తయారు చేయడంతో తింటున్న వినియోగదారులు రోగాల భారిన పడుతున్నారు. ఘట్‌కేసర్‌లోని పలు హోటళ్లో శుభ్రత పాటించడం లేదని గతంలోను ఆరోపణలు వచ్చాయి. తాగా సోమవారం సాయంత్రం నాచారంకు చెందిన శ్రీకాంత్ టిఫిన్ చేయడానికి తన మిత్రులతో కలిసి అన్నపూర్ణ హోటల్‌కు వచ్చాడు. ఇడ్లీ, మైసూర్ బజ్జీ ఆర్డర్ చేసి తింటుండగా ఇడ్లీలో రెండు వెంట్రుకలు వచ్చాయి. టిఫిన్ శుభ్రంగా లేదని హోటల్ నిర్వహకులను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వడం లేదని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. అధికారులు శుభ్రత పాటించని అన్నపూర్ణ హోటల్‌పై చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## రెండు బైకులు ఢీ... ఇద్దరికీ గాయాలు

**కుల్కచర్ల, నవంబరు 4, ప్రభాతవార్త:** ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం సాయంత్రం కుల్కచర్లలో చోటుచేసుకుంది. జిల్లేడు చౌదరి గూడెం మండలం జాకారం గ్రామానికి చెందిన మల్లికార్జున్ (45) పరిగి రోడ్డు నుండి కుల్కచర్ల వైపు వెళుతుండగా దోమ మండలం గొడుగుని పల్లి గ్రామానికి చెందిన రాజు(38) మద్యం మత్తులో మల్లికార్జున్ బైకును ఢీకొట్టాడు. మల్లికార్జున్ కుడికాలు విరిగింది. తలలకు గాయాలయ్యాయి. రాజుకు ముక్కు నుండి రక్తం రావడంతో క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఇద్దరి పరిస్థితి నిలకడగానే ఉందని స్థానికులు తెలిపారు.

## నేడు పరిగికి ఉపముఖ్యమంత్రి భట్టి రాక

### -పలు సబ్ స్టేషన్లకు శంఖుస్థాపన - పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి, నవంబరు 4, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని పలు మండలాలలో సబ్ స్టేషన్ల నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం శంఖుస్థాపన చేయనున్నట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటలకు నజీరాబాద్ చేరుకుంటారని, తర్వాత పరిగిలో 400 కె.వి. సబ్ స్టేషన్ , గట్పల్లి,గూడూర్,నస్కల్,జాఫర్ పల్లి, గోవిందాపూర్ , కొత్తపల్లి తండా, పగిడ్యాల్ , పెద్ద వార్వాల్ గ్రామాలలో 33/11 కె.వి. సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేయనున్నారు.అనంతరం పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాపై నిఘా: ఎస్ఐ

**పరిగి/కుల్కచర్ల, నవంబరు 4, ప్రభాతవార్త:** అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో ఇసుక తయారు చేస్తున్న డంపింగ్ యార్డ్‌లో నిలువచేసిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులకు అప్పచెప్పారు. రెండు ఇసుక లోడ్‌తో ఉన్న ట్రాక్టర్లను సీజ్ చేసి స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై పోలీస్ శాఖ నిఘా ఎప్పటికీ ఉంటుందని ఇప్పటికైనా వారు తమ పద్ధతులు మార్చుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.


ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

## జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ

**రంగారెడ్డి, నవంబరు 4 ప్రభాతవార్త :** మంచాల మండలం లోయపల్లి లో మానవ సేవే మాధవ సేవ అనే మహత్తర భావంతో జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ చేశారు. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక మంది కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు కొత్త వెలుగు ప్రసాదిస్తున్నారు. దూరదృష్టి,సమీపదృష్టి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి నిపుణులైన కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి,తగిన అద్దాలు ఉచితంగా అందజేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫౌండేషన్ చూపిన నిస్వార్థ సేవ సమాజంలో చైతన్యాన్ని తమ వంతు నింపుతోంది.ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్పూర్తిని నింపింది. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును ప్రసారించే కళ్ళ సంరక్షణలో జన సందేశ్ ఫౌండేషన్ ఒక మార్గదర్శక సంస్థగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో జన సందేశ్ ఫౌండేషన్ చైర్మన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దాన్నే భాషయ్య,డాక్టర్ మధుసూదనా రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శి కారింగు రాజు, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు బండి రాజు,మాజీ వార్డ్ మెంబర్ పోలగోని రామచంద్రయ్య,ఆర్గనైజర్ అశ్వల బాలరాజు,కన్వీనర్ మోర శ్రీశైలం,మాజీ బూత్ అధ్యక్షులు సుంకర మహేష్, భాను, చెరుకు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు కళ్ల అద్దాలు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

## హరీష్ రావుకు బిఆర్ఎస్ నాయకులు పరామర్శ

**కేశంపేట, నవంబరు 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి చెందడంతో మంగళవారం కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావును మంగళవారం హైదరాబాదులో హరీష్ రావు నివాసంలో కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గన్నోజు వేణుగోపాల్ చారి, మాజీ ఎంపిటిసి యాదగిరి,భవత్ రెడ్డి, షకీల్,సలీం ,సాయిరాం,దినేష్ బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.


మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శిస్తున్న సంగెం గ్రామ బిఆర్ఎస్ నాయకులు

**కొడంగల్, నవంబరు 4 ప్రభాతవార్త :** మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత హరీష్‌రావును కొడంగల్ బిఆర్ఎస్ నాయకులు కలిశారు.హరీష్‌రావు తండ్రి నారాయణరావు కొద్ది రోజుల క్రితం మరణించడంతో మంగళవారం హైద్రాబాద్‌లో కోకాపేటలోని నివాసంలో మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి వారి తండ్రి చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మెన్ శ్యాంస రామకృష్ణ,దౌల్తాబాద్ నరోత్తంరెడ్డి,మద్దూర్ సలీం,వీరారెడ్డి తదితరులున్నారు.


మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన కొడంగల్ బిఆర్ఎస్ నాయకులు

## అయ్యప్ప ఆలయానికి విరాళం

**మాడ్గుల, నవంబరు 4 ప్రభాతవార్త :** మండలంలోని కొల్కులపల్లిలో నూతనంగా నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం కోసం ఆమన్‌గల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ భట్టు కిషన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు 2లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆలయాని గత రెండు సంవత్సరాల క్రితం పనులు ప్రారంభించి కొంత నిర్మాణం జరిగినప్పటికి కొన్ని కారణాలవల్ల నిలిచిపోయింద న్నారు.గ్రామంలోని అయ్యప్ప మాలదారస్వాములు, అయప్ప భక్తుల కోరిక మేరకు ఆలయా నిర్మాణం పనులు ప్రారంభం చేయడానికి నిధులు చేకుర్చినట్లు తెలిపారు.మంగళవారం గురుస్వామి మట్ట యాదయ్యకు 50వేల నగదు అందించారు.ఆలయం పూర్తి అయేంతవరకు సహకారం అందిస్తామన్నారు.


విరాళం అందజేస్తున్న భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి రెండు రోజులు రిమాండ్



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులను పరిగి జైలుకు తరలిస్తున్న దృశ్యం.

**కోట్‌పల్లి, నవంబరు 4 ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి రెండు రోజుల పాటు రిమాండ్ విధించి పరిగి జైలుకు తరలించిన సంఘటన కోట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని మంగళవారం నాడు చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి ధారూర్ మండల పరిధిలోని నర్స పూర్ గ్రామానికి చెందిన బిచ్చయ్య తండ్రి నర్సయ్య, మోమిన్‌పేట్ మండలానికి చెందిన ఆర్, బాల్‌రాజ్, తండ్రి అంబయ్య,లు మద్యం తాగుతూ బైక్‌పై డ్రైవ్ చేయడంతో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరు పట్టుబడ్డారు వీరిని అరెస్టు చేసి వికారాబాద్ కోర్టులో హజరు పరుచగా వీరికి రెండు రోజుల పాటు రిమాండ్ విధించి ఒక్కకరికి రూ,3500, రూపాయాలు చోప్పున కోర్టు ఫైన్ వేయడం జరిగిందని ఎస్సై శైలజ పేర్కొన్నారు,


భక్తులకు కొంగు బంగారం

# మైసిగండి మైసమ్మ తల్లి

# నేటి నుంచి మైసిగండి మైసమ్మ తల్లి జాతర



**కడ్తాల్, నవంబరు 4, ప్రభాత వార్త :** భక్తులకు కొంగు బంగారం వెలుగొందుతున్న పేదల ఇలవేల్పు శక్తి స్వరూపిణిగా మైసిగండి మైసమ్మ తల్లి జాతర 5న క్షీ రాభిషేకం, 6న రాత్రి పుష్ప రథోత్సవం, 7న పెద్దతేరు, 8న పూర్ణాహుతి, 9న బోనాలు , బండ్లు తిరిగే కార్యక్రమం, 10న అమ్మవారికి కూరగాయల అలంకారాలతో జాతర ఉత్సవాలు ముగిస్తాయి. జిల్లాలో మైసిగండి మైసమ్మ తల్లి ఆలయం ప్రసిద్ధి గాంచింది రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మైసమ్మ ఆలయాలు ఉన్న మైసిగండి మైసమ్మ కు ప్రత్యేక స్థానం ఉంది రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా బాసిలుతూ నిత్యం పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లి హైదరాబాదుకు 45 కిలోమీటర్ల దూరంలో శంషాబాద్ విమానాశ్రయానికి, నూతనంగా నిర్మిస్తున్న ఫోర్త్ సిటీకి సమీపంలో హైదరాబాద్ శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై ఈ ఆలయం ఉంది ప్రతి ఆదివారం, మంగళవారం, గురువారాల్లో పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారికి వడి బియ్యం పోసి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. నూతనంగా వాహనాలు కొన్నవారు ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నాలుగు శతాబ్దాల క్రితం బండ్ల బాట పక్కన రావి చెట్టు కింద ఉన్న అమ్మవారు రాతి విగ్రహాన్ని అక్కడి ప్రజలు గుర్తించి నిత్యం పూజలు చేయడం ప్రారంభించారు .మైసిగండి గ్రామానికి చెందిన రామావత్ పంచు నాయక్ 1985లో అమ్మవారికి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆనాటి నుంచి భక్తుల ఇలవేల్పుగా చుట్టుపక్కల గ్రామాలతో పాటు మహబూబ్‌నగర్, నల్గొండ ,రంగారెడ్డి జిల్లాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి పంతు నాయక్, ఆలయ ఇఒ స్నేహలత తెలిపారు.

-నాలుగు కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాపై ఫిర్యాదు

-అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

# ప్రభుత్వ భూమిని కాపాడండి


ప్రభుత్వ భూమి కబ్జాపై కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేస్తున్న పలువురు

**రంగారెడ్డి, నవంబరు 4 ప్రభాతవార్త :** తెలంగాణ భూముల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య, ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ మంచాల మండలం ఆగపల్లి గ్రామపంచాయతీ సమీపంలోని సర్వేనెంబర్ 191,187 లలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు వెంచర్ యజమానిపై సోమవారం ఫిర్యాదు చేశారు. సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య ,ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ గతంలో రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా రెండు రోజులు సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి బోర్డు నాటించారు.ప్రభుత్వ అధికారులను కాదని వెంచర్ నిర్వాహకులు ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు మాయమైందని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్న సం బంధిత వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్థానిక రెవిన్యూ అధికారులు వెంచర్ యాజమాన్యంతో కుమ్ముక్కై ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నా ఏం మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ భూమిని కాపాడకుండా వెంచర్ యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని అన్నారు.ప్రభుత్వ భూమి నుండి రోడ్డు నిర్మాణానికి సహకరించిన అధికారులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం కబ్జాకు గురైన భూమి విలువ మార్కెట్ రేటు ఒక ఎకరం రూ.4 కోట్ల వరకు ఉంటుందని విలువైన భూమిని కాపాడడంలో విఫలమైన స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.లేని యెడల మంచాల మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే వరకు వదిలిపెట్టబోయేది లేదని అన్నారు. ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులపై చర్యలకు డిమాండ్ చేశారు.

# పలు అభివృద్ధి పనులపై దిశా నిర్దేశం

## ఎంపిడిఒ రవిచంద్ర కుమార్ రెడ్డి

**కేశంపేట, నవంబరు 4 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఎంపిడిఒ రవిచంద్ర కుమార్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరిగే విధంగా చూడాలి, గ్రామాలలో మంచినీటి సరఫర, జల సంజాయి జన బాగా దారి 2.0 క్రింద పనులు చేపట్టుటకు, పారిశుద్యం ఎంజి ఎన్‌ఆర్‌ఈజీఎస్, 2026 27 సంవత్సరమునకు గాను చేపట్టనున్న ఈజీఎస్ పనులను గుర్తించి ప్రణాళికలు తయారు చేయుటకు గ్రామ పంచాయతీలు, భవనాలు నిర్వహించుటకు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జలసంచాయి జనం బాగా దారి 2.0 కింద వ్యక్తిగత లబ్ధిదారులకు మ్యూజిక్ సోకు వ్యక్తిగత లబ్ధిదారులకు మ్యాజిక్, బోర్వెల్ రీఛార్జ్ స్టిక్కర్స్, పొలాలలో వాళ్ల కట్టలు మొదలైన పనులను గుర్తించుటకు లబ్ధిదారులను ఎంపిక చేసి వెంటనే మంజూరు చేయించాలని ఆయా గ్రామాల పంచాయతీలకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అజిత్ తోపాటు టెక్నికల్ అసిస్టెంట్లు, మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు

# ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**ఆమనగల్లు, నవంబరు 4 ప్రభాతవార్త :** ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో మంగళవారం మండల అధికారులు పర్యటించారు. పంచాయతీ ప్రత్యేకాధికారి అభిషేక్, ఏపిఎం మాధవరెడ్డితో కలిసి ఎంపిడిఒ కుసుమ మాధురి పర్యటించారు. గ్రామస్థులతో గ్రామసభ నిర్వహించారు. పలు అంశాలపై అవగాహన కల్పించి గ్రామంలో నిర్మాణం జరుపుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఉపాధి హామి పథకం పనుల వివరాలు, గుర్తింపు, కార్బన్ క్రెడిట్స్, అనుసంధానాల రహదారులు, ఇందిరమ్మ ఇళ్ళనిర్మాణంపై గ్రామసభలో సమీక్షించారు. అలాగే గ్రామంలో మురుగు ప్రవాహాన్ని అరికట్టేందుకు ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలన్నారు. సింగంపల్లి రహదారికి బీటి రోడ్డు మంజూరైనప్పటికీ పనులు చేపట్టలేదని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టి బస్ సర్వీస్ రాకపోకలకు అనుగుణంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, టిఏ జయమ్మ, వినోద్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.


సింగంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలిస్తున్న ఎంపిడిఓ కుసుమ మాధురి

# కిషన్ రావు సేవలు మరువలేనివి

## బిజెపి నాయకులు

**మేడ్చల్, నవంబరు 4 ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు డి.వి. కిషన్ రావు సేవలు మరువలేనివని పలువురు నాయకులు అన్నారు. మంగళవారం మేడ్చల్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మేడ్చల్ మున్సిపల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డి.వి. కిషన్ రావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ డి.వి. కిషన్ రావు పార్టీ కోసం జీవితాంతం అంకిత భావంతో పనిచేశారని, పార్టీని బలోపేతం కోసం ఆయన చేసిన కృషి అపారమని అన్నారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడుగా మాత్రమే కాకుండా ఓ సామాజిక కార్యకర్తగా ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కారం చూపే దిశగా పనిచేశారని గుర్తు చేశారు. మేడ్చల్‌లో కిషన్ రావు కుటుంబం ఎంతో ప్రఖ్యాతిగాంచిందని,ఆయన తండ్రి మేడ్చల్ అభివృద్ధి కోసం స్వంత భూములను ధారాదత్తం చేసి, ప్రజా అవసరాల భవనాల నిర్మాణానికి సహకరించారని, మేడ్చల్ పోలీస్ స్టేషన్, మేడ్చల్ బస్ డిపో, ఐటీఐ కాలేజీ ఆయన కుటుంబం చేసిన దాతృత్వం వల్లే సాధ్యమయ్యాయని తెలిపారు.

పార్టీ పట్ల ఆయన నిబద్ధత కలిగిన నాయకుడని, ఆయన బిజెపి ఆలోచనలపట్ల విశ్వాసంతో పనిచేసి అనేకమందిని రాజకీయాలలోకి తీసుకువచ్చారని, తన క్రమశిక్షణ, సమయపాలన, సేవాభావం పార్టీకి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. నేడు మేడ్చల్‌లో బిజెపి పార్టీ విస్తరించి ఎదగడానికి కిషన్ రావు వేసిన బాటే దారిదీపమని అన్నారు. ఆయన స్ఫూర్తితో మేడ్చల్‌లో పార్టీని మరింత బలోపేతం చేసే కార్యక్రమాలు చేపడతామని స్థానిక బిజెపి నాయకులు అన్నారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున స్వామి, బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, మాజీ ఎంపిటిసి బాలమల్లేష్, బిజెపి సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, ఎల్లంపేట్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల బిజెపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కావేరీ శ్రీధర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రేమ్ దాస్, వంశీ విజయ్ వంజరి, ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, నాయకులు లవంగ శ్రీకాంత్, రాఘవ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కైరంకొండ గణేష్, సింగిరెడ్డి నరేందర్ రెడ్డి, పోచయ్య, మహేష్, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, విష్ణు గౌడ్, రామచంద్ర రెడ్డి, వెంకటేష్ వంజరి, ఈశ్వర్ కురుమ, వెంకటేష్ చారీ, తోట అనిత, హేమలత రెడ్డి, పుష్ప మల్లారెడ్డి, అవినాష్ చారీ, మహేష్, విష్ణు, లక్ష్మణ్ వంజరి, వినోద్, శ్రీనివాస్ ముదిరాజ్, వంశీ రెడ్డి, పురుషోత్తం, నర్సింగ్ రజక, కుటుంబ సభ్యులు మోహన్ రావు, కౌశిక్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్‌లో కిషన్‌రావు సంస్మరణ సభలో పాల్గొన్న బిజెపి నాయకులు

## సహస్ర దీపారాధన మహోత్సవం జయప్రదం చేద్దాం

### కిషన్ ప్రభు భక్తబృందం

**కేశంపేట, నవంబరు 4 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మణ దాసు గురుదేవుల 50వ సహస్ర ఆరాధన మహోత్సవాన్ని జయప్రదం చేద్దామని కిషన్ ప్రభు భక్త బృందం తెలిపారు. కిషన్ ప్రభు శిష్యుడైన లక్ష్మణ దాసు గురుదేవుల ఆరాధన మహోత్సవాన్ని గత 50సంవత్సరాల నుండి గ్రామంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా కార్తీక పౌర్ణమి నేడు బుధవారం స్వామివారి గురుపూజ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువు గారి ఆదేశానుసారం ప్రతినెల మొదటి రోజున గీతా పారాయణం విష్ణు సహస్రనామ పఠనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురుపూజ కార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకొని స్వామివారి కృప పొంది విజయవంతం చేయాలని కిషన్ ప్రభు భక్త బృందం తెలిపారు.



## విద్యార్థులు నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### : సిఐ నందీశ్వర్ రెడ్డి

**యాచారం,నవంబరు 4 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు మట్టిలో మాణిక్యాల అని వారిలో ఉన్న నైపుణ్యాన్ని బయటకి తీసుకురావడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమనీ యాచారం సిఐ నందీ శ్వర్‌రెడ్డి అన్నార. మంగళవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నేరాలపై అవ గాహన కల్పిస్తూ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సిఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యా ర్థులు మట్టిలో మాణిక్యాలని మీలో ఉన్న నైపుణ్యం స్వతహాగా క్రమశిక్షణతో ఉపాధ్యాయుల సూచనల పాటించినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. నేటి యువత పాశ్చాత్తా సాంస్కృతికి అలవాటై విద్యకు దూరమవుతున్నారని వాటిని గమనించి సన్మార్గంలో నడుచుకోవాలని సూచన చేశారు. గంజాయి, ఆన్లైన్ గేమ్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచన చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


నంది వనపర్తి జడ్పీహెచ్ఎస్‌లో యాచారం పోలీసులు అవగాహన కార్యక్రమం

## విధి నిర్వహణలో హోంగార్డు ఆకస్మిక మృతి

**వికారాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ కార్యాలయంలోని మోటార్ ట్రాన్స్‌పోర్టు సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాస్ అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషయమై జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి వివరాలు వెల్లడిస్తూ ప్రకటన విడుదల చేశారు. చేవేళ్ళ మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన హోం గార్డ్ అధికారి సిహెచ్.శ్రీనివాస్ మంగళవారం విధులు నిర్వహిస్తూ అకస్మాత్తుగా పడిపోయాడు. వెంటనే అప్రమత్తమైన తోటి సిబ్బంది వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అప్పటికే శ్రీనివాస్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆసుపత్రిని సందర్శించి శ్రీనివాస్ మృతికి గల కారణాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ను ఆయన పరామర్శించారు. మృతుడు హోం గార్డు శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని పూర్తి భరోసా కల్పించారు. శ్రీనివాస్ హఠాత్మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, ఇది పోలీస్ శాఖకు కూడా తీరని లోటని ఆయన పేర్కొన్నారు.మృతుని మరణానికి సంబంధించి ఉన్న అ నుమానాలు, ఆందోళనల ు దృష్టిలో ఉంచుకుని, శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలో కరెంట్ షాక్‌కు మరణించారా, మరేదైనా ఇతర కారణంతో మృతి చెందారా అనే విషయంపై దర్యాప్తు జరుగుతోందని ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో వాస్తవాలు తెలుసుకోవడానికి పోస్ట్ మార్టం ఎగ్జామినేషన్ తుది నివేదిక కీలకమని తెలిపారు. నివేదిక వచ్చేవరకు ఎలాంటి ముందస్తు నిర్ధారణకు రావద్దని ఎస్పీ సూచించారు. ఈ విషయమై సీఐ భీమకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.


హోంగార్డు మృతిపై వైద్యులను కారణాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ